

కొల్చారం: రంగంపేటలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న గాలి అనిల్‌కుమార్



శివ్వంపేట: గుండ్లపల్లిలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మహేశ్‌గుప్తా

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

## ఇంటింటీ ప్రచారంలో గాలి అనిల్‌కుమార్

కొల్చారం/చిలిపిచెడ్/వెల్దుర్తి/నర్సాపూర్/శివ్వంపేట/, నవంబర్ 23: కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దని, ఎన్నికలప్పుడే వచ్చి కల్లిబొల్లి మాటలు చెబుతారని బీఆర్‌ఎస్ పార్టీ కొల్చారం మండల ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్ అన్నారు. కొల్చారం మండల వ్యాప్తంగా శనివారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. రంగంపేటలో గాలి అనిల్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేశ్‌కుమార్, బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుడు బండి రమేశ్‌తో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. 30 తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే వేసి సునీతారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే కొల్చారంలో ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణాగౌడ్, ముత్యం ప్రవీణ్‌కుమార్, రాజాగౌడ్ పాల్గొన్నారు. చిన్నాఘన్‌పూర్‌లో ఇంటింటికీ ప్రచారంలో సీడీసీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఏడుపాయల డైరెక్టర్ బాగారెడ్డి, సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని, సొసైటీ వైస్ చైర్మన్ పిల్లెల రాజాగౌడ్, పోతంశెట్‌పల్లి గ్రామంలో సర్పంచ్ నాగరాణి నర్సింహులు, ఎంపీటీసీ భాగ్యలక్ష్మిసిద్ధిరాములు, మాజీ సర్పంచ్ చిట్యాల యాదయ్య, ఏడుపాయల డైరెక్టర్ యాదాగౌడ్, మాజీ డైరెక్టర్ గౌరీశంకర్ పాల్గొన్నారు.

☛ కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని చిలిపిచెడ్ మండల ఇన్‌చార్జి జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్ పిలుపునిచ్చారు. శనివారం చిలిపిచెడ్ పార్టీ కార్యాలయంలో మండల బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం నాయకులతో కలిసి ఫైజాబాద్, బండపోతుగల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో మన్సూర్ పాల్గొన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేసి నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మన్ రాంచెంద్రారెడ్డి, మండల కో అప్షన్ సభ్యుడు షఫీయొద్దీన్, చిట్కుల్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సోమక్కపేట, చిట్కుల్, జగ్గంపేట ప్రజలకు ఈవీఎంలతో కారు గుర్తును సోమక్కపేట సర్పంచ్, మండల బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్ శనివారం ఇంటింటా ప్రచారం చేశారు.



చిలిపిచెడ్‌లో మాట్లాడుతున్న జడ్పీ కో అప్షన్ సభ్యుడు మన్సూర్

☛ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధే పథకాలే బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని మాసాయిపేట మండల ఇన్‌చార్జ్, శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మాసాయిపేట మండలంలోని రామంతాపూర్‌తండాలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ గోపి, నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనునాయక్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలలో పాటు మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి సునీతారెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

☛ నర్సాపూర్ మండలంలోని నాగులపల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ నాయకుడు జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బ్రాహ్మణపల్లిలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ సత్యాగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆంజనేయులు, ఏసు, కిషన్, శ్రీనివాస్‌గౌడ్, కమ్మరి రాజు, కమ్మరి నర్సింలు, నీరుడి శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

☛ శివ్వంపేట మండలంలోని గ్రామాల్లో శనివారం ఎంపీపీ కల్లూరి కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, సర్పంచులు పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, బాబురావు, స్వరాజ్యలక్ష్మి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీలు సత్తిరెడ్డి, గోవింద్‌నాయక్, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తి: రామంతాపూర్‌తండాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నర్సాపూర్ : బ్రాహ్మణపల్లిలో వృద్ధులకు కారు గుర్తును చూపిస్తున్న సత్యాగౌడ్



చిలిపిచెడ్: సోమక్కపేటలో ఈవీఎంతో ప్రజలకు కారుగుర్తు చూపుతున్న లక్ష్మణ్



నర్సాపూర్ : నాగులపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జీవన్‌రెడ్డి, నాయకులు



ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పైతర గ్రామ కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు

## బీఆర్‌ఎస్‌లో చేరిక

కొల్చారం, నవంబర్ 25: మండలంలోని పైతర గ్రామ కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరి నాగరాజు శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వెల్దుర్తి మండలం హస్తాల్‌పూర్‌లో ఎన్నికల ప్రచారంలో నాగరాజుకు గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువ నాయకుడు రవితేజరెడ్డి, సర్పంచ్ సంతోష, మాజీ సర్పంచ్ మురళీగౌడ్, ఎంపీటీసీ ఆరట్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బగలాముఖి శక్తిపీఠంలో నేడు జ్వాలాతోరణం

శివ్వంపేట, నవంబర్ 25: కార్తికమాసం సందర్భంగా జ్వాలాతోరణం మహోత్సవాన్ని కార్తిక శుక్ల చతుర్దశి ఆదివారం సాయంత్రం 6 గంటలకు బగలాముఖి ట్రస్ట్ సభ్యుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తామని శనివారం అమ్మవారి ఉపాసకులు, బగలాముఖి ట్రస్ట్ చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. హైదరాబాద్ ఎన్టీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కోటి దీపోత్సవంలో శివ్వంపేట బగలాముఖి శక్తి పీఠం అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## ఆత్మానంద ఆశ్రమంలో యజ్ఞం

నర్సాపూర్, నవంబర్25: మండలంలోని రుస్తుంపేట్ 'ఆత్మానంద ఆశ్రమం'లో ఆశ్రమ పీఠాధిపతి రాజయోగి వెంకటస్వామి ఆధ్వర్యంలో శనివారం శతకోటి రామనామజప యజ్ఞం నిర్వహించారు. ఆదివారం లక్ష పుష్పార్చన, సోమవారం శతరుద్రాభిషేకం,లక్షదీపోత్సవంతో ఈ యజ్ఞం ముగుస్తుందని వెల్లడించారు.

## వెల్దుర్తిలో విద్యార్థుల మాక్‌పోలింగ్

వెల్దుర్తి, నవంబర్ 25: మండల కేంద్రంలో వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్‌ఎం యాదగిరి ఆధ్వర్యంలో విద్యార్థులు మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు, వారి ప్రచారం, ఎన్నికల ఖర్చులు, ఎన్నికలలో విధులు నిర్వహించే అధికారులు, వారి అధికారాలపై హెచ్‌ఎం విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి

రేగోడ్, నవంబర్ 25: వాహనదారులంతా కచ్చితంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్‌ఐ రాజయ్య సూచించారు. శనివారం రేగోడ్ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వాహనదారులంతా ఎల్లప్పుడూ సంబంధిత పత్రాలు, హెల్మెట్ ధరించాలని, ఇన్సూరెన్స్ ప్రతి ఏడాది రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు తల్లి దండ్రులు ద్విచక్రాలు ఇవ్వొద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపికే జరిమానాతోపాటు, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డీపీవో

చిలిపిచెడ్, నవంబర్ 25: పోలింగ్ కేంద్రాల్లో నీటి సౌకర్యం, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి సాయిబాబా సూచించారు. శనివారం మండల కేంద్రమైన చిలిపిచెడ్, చిట్కుల్, చండూర్ గ్రామాల్లో స్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను ఎంపీవో రమేశ్‌తో కలిసి పరిశీలించారు. ఎంపీడీవో శశిప్రభ, ఆయా గ్రామాల కార్యదర్శులు తిరుపతి, జితేందర్, కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## రాత్రి పది దాటి ప్రచారం చేస్తే కేసులు

రేగోడ్, నవంబర్ 25: ఎన్నికల ప్రచారానికి ఇంకా మూడు రోజులు ఉందని, పార్టీల ప్రచారాలు రాత్రి పది దాటితే కేసు నమోదు చేస్తామని ఎస్సై రాజయ్య సూచించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎవరైన గ్రామాల్లోని ఓటర్ల ఇంటికి వెళ్లి ప్రచారం చేసిన డబ్బులు, వస్తువులు ప్రలోభాలు పెట్టిన.. వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో అనుమతులు లేకుండా ఎవరైనా మద్యం అమ్మితే పోలీసు దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

## ప్రజలు బీఆర్‌ఎస్‌కే పట్టం కడతారు

● ఎన్నికల ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్

కొల్చారం, నవంబర్ 25: ప్రజలంతా బీఆర్‌ఎస్ పార్టీ వైపే ఉన్నారని కొల్చారం మండలం బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్ అన్నారు. కొల్చారం మండలంలోని రంగంపేటలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ మూడోసారి సీఎంగా కేసీఆర్ పక్కా అని, తెలంగాణ గడ్డపై హ్యాట్రిక్ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి కూడా ప్రజలంతా మరోసారి బీఆర్‌ఎస్ పార్టీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేశ్‌కుమార్, బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు బండి రమేశ్, మాజీ సర్పంచ్ అరిగె విజయ్, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తలారి దుర్గేశ్, సొసైటీ డైరెక్టర్ దుర్గేశ్‌గౌడ్, వార్డు సభ్యులు సురేశ్, సంగమేశ్వర్, మద్దెల శేఖర్, సాయగౌడ్, నాయకులు రవీందర్‌గౌడ్, కంచర్ల నాగరాజు, యాదగిరి, భిక్షపతి, సత్యాగౌడ్, మండల బీఆర్‌ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోశ్‌రావు, మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, చేనేత సహకార సంఘం సభ్యుడు నారాయణ, విఠల్ పాల్గొన్నారు.



కొల్చారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్

## ప్రణాళిక ప్రకారం విద్యాబోధన చేయాలి

శివ్వంపేట, నవంబర్ 25: ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళిక ప్రకారం విధ్యార్థులకు విద్యాబోధన చేయాలని 'సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్' రాజీవ్‌మిశ్రా ఆదేశించారు. శనివారం శివ్వంపేట మండలం గోమారం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను రాజీవ్‌మిశ్రా సందర్శించి 'తొలిమెట్టు, ఉన్నతి' కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అకడమిక్ అధికారి సుదర్శన్‌మూర్తి, మండల విద్యాధికారి బుచ్యానాయక్, సీపీడీ సెల్ సభ్యులు ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.



గోమారం: విద్యార్థులతో మాట్లాడుతున్న రాజీవ్‌మిశ్రా